SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022

జనసేనను గెలిపించాలి..

జగన్ రెడ్డిని ఓడించాలి..

*ప్రతి వీర మహిళ నినాదం ఇదే కావాలి
*జనసేన విజయమే ప్రజా విజయం
*వైసీపీ దౌర్జన్యాలు, మోసాలను ప్రజలకు వివరించాలి
*శ్రీ పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారాలు నమ్మద్దు
*ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి
*ముఖ్యమంత్రికి ప్రజా సమస్యలు వినే తీరిక లేదు
*సామాన్యుడి సమస్యలపై గళం విప్పేందుకే జనవాణి
*ఈ నెల 3, 10 తేదీల్లో విజయవాడలో కార్యక్రమం
*మహిళా కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమంలో శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: జనసేనను గెలిపించాలి.. శ్రీ జగన్ రెడ్డిని ఓడించాలి అనే నినాదంతో ప్రతి వీర మహిళా రాబోయే ఎన్నికలకు సిద్ధమవ్వాలని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ప్రజా విజయాన్ని కాంక్షిస్తున్నారనీ, జనసేన విజయమే ప్రజా విజయం కావాలని తెలిపారు. మనం ప్రజల పక్షాన నిలచినప్పుడే అది సాధ్యపడుతుందన్నారు. రాజకీయాల్లో రాణించాలి అంటే సమకాలీన అంశాలు, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైసీపీ దౌర్జన్యాలు, మోసాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. శనివారం, మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన కృష్ణా, గుంటూరు జిల్లాల మహిళా క్రియాశీలక సభ్యుల రాజకీయ శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర మహిళలను ఉద్దేశించి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ పార్టీ ఉద్దేశాలు, ప్రణాళికలతో పాటు భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలి అనే అంశాలపై అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసుకుందాం. రూ.500 రుసుము చెల్లించి మూడున్నర లక్షల మంది జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం స్వీకరించారు. ఏ రాజకీయ పార్టీకీ ఈ విధమైన సభ్యులు లేరు. ఈ సారి ఎక్కువ మంది వీర మహిళలు సభ్యత్వం స్వీకరించారు. స్థానిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న శ్రీ జగన్ రెడ్డి యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఏకగ్రీవాలు చేయాలని ప్రయత్నిస్తే.. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు చాలా ప్రాంతాల్లో వీర మహిళలే పార్టీ కోసం నిలబడ్డారు.

*అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్

శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద ప్రజలకు ఉన్నంత అభిమానం, నమ్మకం రాష్ట్రంలో మరే నాయకుడి మీద లేదు. ఆ నమ్మకాన్ని మరింత బలపడే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. క్రియాశీలక సభ్యులుగా ఒక్కొక్కరు కనీసం 100 మందిని ప్రభావితం చేయాలి. అధ్యయనం చేసిన అంశాలు క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లాలి. జనసేన పార్టీ లో మరింత మంది చేరేలా ప్రజల్లో చైతన్యం తేవాలి. వీర మహిళలంతా ప్రజా సేవ కోసం, పార్టీ బలోపేతం కోసం పని చేయాలి. మీరు చేసే అన్ని కార్యక్రమాలకు పార్టీ అండగా ఉంటుంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం మీద ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, అభాండాలు వేసినా మీరు పట్టించుకోవద్దు. అంతా ఐక్యంగా పని చేస్తే ఎవరెన్ని కుట్రలు చేసినా చెల్లవు. జనసేన బలం ఏంటో చూపించాల్సింది వీర మహిళలే. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయండి. పార్టీ తరఫున ఏ కార్యక్రమం చేసినా ప్రజల కోసమే నిలబడుతుంది. ఎన్నికల తర్వాత మూడు నెలలకే ఇసుక కొరత, భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏ విధంగా పోరాటం చేశారో రాష్ట్రం మొత్తం తెలుసు. ఆయన పిలుపు మేరకు వాడ వాడలా శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో భవన నిర్మాణ కార్మికుల కడుపు నింపాం.

*ప్రభుత్వ లోపాలు ఎత్తి చూపితే అక్రమ కేసులు బనాయిస్తున్నారు

శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో మందిని అన్యాయం చేస్తోంది. రాష్ట్రంలో ఇసుక మాఫియా. లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయి. నేటి పాలకుల గురించి సామాన్య ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోండి. పార్టీ నుంచి వచ్చే సమాచారాన్ని క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లండి.

కొనసాగింపు 2వ పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022



ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించండి. ప్రభుత్వ లోపాలు ఎత్తిచూపితే దాడులు చేస్తున్నారు. అక్రమ కేసులు పెడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో మీకు అండగా ఉండేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ తరఫున బలమైన న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఎవరో పోస్టులు పెడితే జనసైనికులపై కేసులు పెట్టారు. పోలీసులతో కొట్టించి పైశాచికానందాన్ని పొందుతున్నారు. ఈ అంశాలన్నీ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి.

*సమస్యలు వినే తీరిక సీఎంకి లేదు

ప్రజల సమస్యలు వినే తీరిక ముఖ్యమంత్రికి లేదు. వారి ఎమ్మెల్యేలు కూడా అదే పంథాలో పయనిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సామాన్యుడి సమస్యలు తెలుసుకుని వారికి భరోసా నింపేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు వచ్చి జనవాణి కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 3,10 తేదీల్లో విజయవాడ మాకినేని బసవపున్నయ్య భవన్ లో ప్రత్యక్షంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. సాయంత్రానికి సంబంధిత అధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా కవరింగ్ లెటర్ తో సమాచారం ఇస్తారు. మరుసటి రోజు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం చూపుతారు.

*రైతుల ఆత్మహత్యల్ని అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారు

శ్రీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు వచ్చి రూ. 5 కోట్ల సొంత నిధులు ఇచ్చి ఆదుకున్నారు. ఏ ఒక్క రాజకీయ నాయకుడైనా అలా సొంత డబ్బు సాయం చేసిన దాఖలాలు ఉన్నాయా? జనసేన చేస్తున్న సాయాన్ని ముఖ్యమంత్రి సిగ్గులేకుండా అవహేళన చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యల్ని అవమానించే విధంగా మాట్లాడుతున్నారు. చెక్కులు తీసుకున్న వారు రైతులే కాదంటున్నారు. ఇప్పటి వరకు నాలుగు జిల్లాల్లో కౌలు రైతు కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం చేశాం. ప్రభుత్వం దగ్గర లెక్కలు లేకుండే మా పార్టీని అడిగితే ఇస్తాం. లేదు మీకు దమ్ముంటే స్వయంగా మా సభలకు రమ్మని చెప్పాం. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో 13 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి గారి సొంత అమ్మమ్మ గారి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి జనసేన పార్టీ రూ. లక్ష ఆర్థిక సాయం చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి కూడా సాయం అందించారు. మేము అడుగుతుంది మీరు పాదయాత్రలో ప్రకటించిన విధంగా రూ. 7 లక్షల సాయం చేయాలని. ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికీ ఇచ్చిన హామీ మేరకు రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలి. తూర్పు గోదావరి జిల్లాలో 57 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం రాష్ట్రంలో దుస్థితిని తెలియచేస్తోంది. క్రియాశీలక సభ్యురాళ్లుగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి. ప్రతి ఒక్కరు ఓటు వేయాలి. రేపటి రోజున జనసేన పార్టీ అధికారంలోకి రావాలి. దాని కోసం చిత్తశుద్ధితో పని చేయాలి" అన్నారు.

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం

★ జనసేన పి.ఎ.సి. సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు

శతఘ్ని న్యూస్: చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు స్పష్టం చేశారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం 'జనసేన క్రియాశీలక వీరమహిళల రాజకీయ అవగాహన, పునశ్చరణ తరగతులు' శ్రీ నాగబాబు గారు ప్రారంభించారు. వీర మహిళలు జ్యోతి ప్రజ్వలన చేశారు. తొలి విడతగా కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాలో 5 నియోజక వర్గాలు, విజయవాడ నగర పరిధిలోని మహిళ క్రియాశీలక సభ్యులకు ఈ తరగతులు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "మహిళలకు రాజకీయ వ్యవహారాల్లో గౌరవప్రదమైన స్థానం అందించాలని ఆకాంక్షించే పవన్ కళ్యాణ్ గారు మహిళల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వీర మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ మధ్యకాలంలో అన్ని రాజకీయ పార్టీలు మహిళా సాధికారత గురించి ఎక్కువగా మాట్లాడుతున్నానయి కానీ దానిని ఆచరణలో చేసి చూపే వారు చాలా తక్కువ. సంప్రదాయ రాజకీయ పార్టీల్లో మహిళలను ప్రచారాల కోసం ఉపయోగించుకునే వారు ఎక్కువయ్యారు. జనసేన పార్టీలో ప్రతీ మహిళను వీరమహిళ అనే పేరుతో గౌరవించుకునే సంస్కృతి ఉంది. మనకు ఎన్ని కష్టాలు, ఎన్ని ఇబ్బందులు ఉన్నా అమ్మ మొహం చూడగానే అన్నీ మరచిపోతాం, మనకు తోబుట్టువులు లాంటి మహిళలు ఓదార్పు ఇస్తారు. అమరావతి ఉద్యమంలో కీలక భుమిక పోషించిన గౌరవం మహిళలకు దక్కుతుంది. మహిళల వస్త్రధారణ మీద కామెంట్ చేయడం చాలా మందికి ఫ్యాషన్ అయింది. చూసే కళ్ళను బట్టి ఆలోచన ఉంటుంది. మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉన్నద"ని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి శ్రీ పి.హరిప్రసాద్ ఈ కార్యక్రమానికి స్వాగతం పలికారు. పార్టీ కోశాధికారి శ్రీ ఎ.వి. రత్నం పాల్గొన్నారు. పార్టీ అధికార ప్రతినిధి శ్రీ త్రినాథ్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీ కందుల దుర్గేశ్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీ శ్యాం సుందర్, విజయవాడ నగర అధ్యక్షుడు శ్రీ పోతిన వెంకట మహేష్, పార్టీ లీగల్ సెల్ చైర్మన్ శ్రీ ఇవన సాంబశివ ప్రతాప్, పార్టీ అధికార ప్రతినిధి శ్రీ కోటంరాజు శరత్ కుమార్ వివిధ అంశాలపై వీర మహిళలకు అవగాహన కల్పించారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022

ఆడబిడ్డలను అవమానించడమే వైసీపీ ప్రభుత్వ నీతి

★ మాన మర్యాదలకు భంగం కలిగి బాధలో ఉంటే తల్లి పెంపకంలో లోపం అంటారా?
★ సైద్ధాంతిక బలం ఉన్న ఆడపడుచులను వెలికి తీయడానికే శిక్షణ తరగతులు
★ మహిళలు చైతన్యవంతమైతేనే సమాజానికి మేలు
★ అవినీతిమయమైన రాష్ట్రాన్ని ఐక్యంగా రక్షించుకుందాం
★ దోపిడి చేసే పాలకులను జనసేన అడ్డుకుంటుంది
★ రాజ్యాంగంలోని కీలక అంశాలపై అందరినీ చైతన్యవంతులను చేస్తాం
★ మంగళగిరిలో వీరమహిళల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం– అవినీతి రాజకీయ నాయకులకు క్రీడా స్థలంగా మారిపోయిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ... పథకాల పేరిట అధికారిక దోపిడీకి పాల్పడుతున్నారని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీది ఆశ అయితే... జనసేనది ఆశయం అని, ఆశయం ఉన్న వాళ్లకు ఓర్పు, సహనం ఉంటుందని అన్నారు. ఆ సహనాన్ని పరీక్షిస్తే భూకంపం ఎలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. శిక్షణ తరగతుల వల్ల సత్వరమే అద్భుత ఫలితాలు జరిగిపోతాయని చెప్పను కానీ... అద్భుతానికి మొదటి మెట్టుగా ఈ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. శనివారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన వీరమహిళల తొలి విడత రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "సైద్ధాంతిక బలం ఉన్న ఆడపడుచులను వెతికి, వెలికి తీయాలి అనే బలమైన సంకల్పంతో రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించాం. ఇల్లు బాగుపడాలంటే ఆ ఇంట్లో ఆడబిడ్డ చదువుకోవాలి. అలాగే సమాజం బాగుపడాలంటే కచ్చితంగా మహిళలంతా చైతన్యవంతులు కావాలి. అప్పుడే మార్పు సాధ్యం. దాని కోసమే ఈ తరగతులు మీతోనే మొదలుపెట్టాం. మగవాళ్లు ఎంతమంది ఉన్నా... స్త్రీ శక్తి వేరు. మహిళా లోకం తలచుకుంటే ఏదైనా సాధించగలరు. మీ ఇంట్లో వాళ్లను సమాజ సేవ చేసేలా మీరే ప్రోత్సహించండి.

★ యుద్ధం ప్రారంభిస్తే గెలవాలనే పట్టుదల స్త్రీలో ఉంటుంది

చిన్నప్పుడు నేను చదువుకున్న ఖడ్గ తిక్కన కథలో యుద్ధభూమి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తికి ఇంట్లో తల్లి, భార్య స్నానానికి నీళ్లు పెట్టి పసుపు, గాజులు కూడా ఇస్తారు. ఇది అతన్ని అవమానించినట్లు కాదు. యుద్ధభూమి నుంచి పారిపోయి వచ్చిన సొంత వ్యక్తి అయినా స్త్రీ భరించలేదు. యుద్ధం ప్రారంభిస్తే గెలవాలనే పట్టుదల కలిగిన వారు మన మహిళలు. అలాగే నేను లలితా త్రిపుర సుందరిని ఆరాధిస్తాను. భండాసురుడు అనే రాక్షసుడిని చంపడం ఇంద్రాది దేవతలకు సాధ్యం కాని పరిస్థితుల్లో లలితా త్రిపుర సుందరి దేవిని వేడుకుంటారు. ఆమె ప్రతిసృష్టి చేసి అన్ని శక్తులను విలీనం చేసుకొని భండాసురుడిని అంతమొందిస్తుంది. అందుకే ఆదిపరాశక్తిని అంతా గొప్పగా పూజిస్తారు. నేను ప్రతి సమావేశంలో భారత్ మాతాకి జై అని చేసే నినాదంలోనూ చుట్టూ ఉన్న తల్లులు, చెల్లెళ్లు, ఆడపడుచులను గౌరవపూర్వకంగానే స్మరిస్తూ ఆ నినాదాన్నిస్తాను. మగవారిలో మాటలు తప్ప ఆచరణ గడప దాటదు. మగవారిని మీరే ముందుడి నడిపించాలి. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ కూడా ఒక స్త్రీమూర్తి ధీరత్వమే. మీలో నుంచి అంతటి బలమైన నాయకురాళ్లు రావాలి. అంతశక్తి మీకు ఉంది. భారతదేశంలో ఒక మంచి పనికి వెళ్తే తల్లినో, ఇంట్లోని ఆడబిడ్డనో ఎదురురమ్మని కోరుతాం. ఆ పని విజయవంతమవుతుందని నమ్మకం. అందుకే రాజకీయ శిక్షణ తరగతులు సైతం మీతోనే మొదలుపెట్టాం.

★ క్రిమినల్స్ కు వంత పాడేందుకా మీ అధికారం?

వైసీపీ ప్రభుత్వంలో హోమ్ శాఖకు మంత్రిగా ఉన్న ఓ ఆడపడుచు... రాష్ట్రంలో ఓ ఆడపిల్లకు అన్యాయం జరిగితే తల్లి పెంపకం సరిగా లేదు అంటూ మాట్లాడటం అత్యంత హేయం. ఒక నేరం జరిగినప్పుడు ఆడపిల్లకు అండగా నిలబడాల్సిన ప్రజాప్రతినిధులు క్రిమినల్స్ కు వంత పాడటం, బాధితుల ఇంట్లో వారిపైన, తల్లి పెంపకం సరిగా లేదంటూ అవమానపరచడం ఈ ప్రభుత్వంలోని పెద్దల నీతి. మిమ్మలను ఇలాంటి అరాచకాలకు అండగా ఉండటానికా గెలిపించింది..? భర్త ఎదురుగా అత్యాచారం చేస్తే – బాధ్యత కలిగిన మంత్రి బాధితురాలుకి ధైర్యం చెప్పకపోగా నేరం చేసిన వాళ్ళను వెనకేసుకొచ్చేలా మాట్లాడారు. సుగాలి ప్రీతి అనే 14 ఏళ్ల బాలికను స్కూలులోనే మానభంగం చేసి హత్య చేశారు. దాన్ని కూడా తల్లి పెంపకం సరిగా లేదని అంటారా? జనసేన పోరాటంతో ఈ కేసు సీబీఐకు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు ఆ తల్లికి మాత్రం న్యాయం జరగలేదు.

★ అవినీతిపరులే అవినీతి నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్లు పెడుతున్నారు

కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే మాట్లాడరు. ఇసుక దోపిడీపై నోరెత్తరు. సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పారు. మద్య నిషేధం అని చెప్పిన వ్యక్తే ఈ రోజు మద్యం అమ్ముతున్నారు. ఆ మద్యం ద్వారానే వైసీపీ నాయకులు నెలకు వ్యక్తిగతంగా దాదాపు రూ.250 కోట్లు సంపాదిస్తున్నారు. అడ్డగోలుగా లంచాలు తింటున్న వ్యక్తులే అవినీతి నిర్మూలనకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్లు పెట్టడం హాస్యాస్పదం. అటువంటి వారికి ఉద్యోగులను శిక్షించే అర్హత ఎక్కడ ఉంది? చట్ట సభల్లో వీరు చేసిన చట్టాలను, హామీలను వారే పాటించరు. ఒక సాధారణ వ్యక్తికి చట్టాలు ఎలా అమలవుతాయో... చట్టాలు చేసిన వ్యక్తులకు కూడా అలానే అమలవ్వాలి. భారతదేశాన్ని నడిపించేది అత్యున్నత రాజ్యాంగమే. ఆ రాజ్యాంగం చెప్పినట్లు ఎవరైనా నడుచుకోవాల్సిందే. సుప్రీం నాయమూర్తులైన రాజ్యాంగానికి తలవంచాల్సిందే. ఇష్టానుసారం కొత్త భాష్యాలు చెప్పడం కాదు. మహిళలకు సరళమైన భాషలో రాజ్యాంగంలోని కీలక అంశాలపై పుస్తకాన్ని అందిస్తాం. మన ప్రాధమిక హక్కులు, బాధ్యతల గురించి తెలుసుకుంటే పోరాట పటిమ పెరుగుతుంది. మనలో అవగాహన పెరిగితే పాలకులు తప్పులు చేయడానికి భయపడతారు.

★ ఆ వీరుల స్ఫూర్తితో...

రెండున్నరేళ్ల క్రితం ఇదే పార్టీ కార్యాలయంలో కూర్చున్న సమయంలో తన కూతురుకు జరిగిన అన్యాయం మరే ఆడబిడ్డకు జరగకూడదని పోరాటం చేసిన సుగాలి ప్రీతి తల్లి శ్రీమతి పార్వతి... ఖమ్మంలో రోడ్డుపై నడుస్తూ లక్షలాది మొక్కలు నాటిన వనజీవి రామయ్య లాంటి వ్యక్తులు నా హీరోలు. దేశం కోసం పోరాటం చేసిన సుభాష్ చంద్రబోస్, ఆజాద్, భగత్ సింగ్ లాంటి వ్యక్తుల స్ఫూర్తి గొప్పది. వారిని అనుసరిద్దాం. బూతులు తిట్టే నాయకులు చాలా అల్పులు. వారి గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు. బలమైన సిద్ధాంతం, స్ఫూర్తి ఉండేవారే మనకు హీరోలు. ఓడిపోయినా బలంగా ఎందుకు ఉన్నామంటే ఆశయాలనే నమ్ముకొని పోరాడుతున్నాం.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022



★ సగటు మనిషి కోసమే జనసేన పుట్టింది

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికొదిలేసింది. వారిని ఎదురించిన వారిని బెదిరిస్తారు. సమస్యలు చెప్పుకొన్న వారిని చంపేస్తారు. నిర్భయంగా ముందుకు వచ్చి జనసేన నిర్వహించే జనవాణి కార్యక్రమంలో సమస్యలను మా దృష్టికి తీసుకురండి. కచ్చితంగా వాటిని అంతే బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అనుశీలన చేస్తాం. రేపు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అర్జీలను తీసుకుంటాం. మిగిలిపోతే వచ్చే వారం కూడా సమస్యలపై అర్జీలను స్వీకరిస్తాం. సచివాలయ ఉద్యోగి అయిన ఆడపడుచు ఇంటిని తాడేపల్లిలో కూల్చి వేస్తే అడిగినందుకు ఏకంగా ఆమె కుటుంబాన్నే చిన్నాభిన్నం చేశారు. ధైర్యంగా ముందుకు వచ్చి ఆ ఆడపడుచు ఇప్పటికీ పోరాటం చేస్తోంది. ఇలాంటి వారికి కచ్చితంగా జనసేన అండగా నిలబడుతుంది. పాలించే వారి తప్పులను ప్రశ్నించకపోతే మరిన్ని తప్పులకు ఆస్కారం ఏర్పడుతుంది. ఆ తప్పులను నిరోధించేందుకు జనవాణి కార్యక్రమం ఒక వారధిలా సహాయపడుతుంది.

★ మార్పు క్రమక్రమంగా వస్తుంది

భారతదేశంలో పెద్ద పార్టీలున్నాయి. భారీ విరాళాలతో నడిచే పార్టీలు ఉన్నాయి. ఈ సమయంలో ఓ మార్పు కోసం కేజ్రీవాల్ నేతృత్వంలో ఆప్ వచ్చింది. ఓ కొత్త మార్పు దిశగా అడుగులు పడ్డాయి. ఒక కొత్త మార్పు క్రమక్రమంగా వస్తుంది. ఇప్పటికే జనసేన పార్టీ అడుగులు వేసింది. పార్టీ నిర్మాణం మీద మాట్లాడే వారికి నేను చెప్పేది ఒక్కటే. ఒక బలమైన భావజాలం కలిగిన వ్యక్తులను కలపాలంటే కాస్త సమయం పడుతుంది. కేవలం నేను మాత్రమే చట్టసభలకు వెళ్లాలి అనుకుంటే ఎప్పుడో వెళ్లేవాడిని. ఒక బలమైన భావజాలం కలిగిన నేతలు అంతా చట్టసభలకు వెళ్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది. దానికోసమే జనసేన పార్టీ ఒక వేదికలా పని చేస్తుంది. ఒక తండ్రి తన ముగ్గురు కొడుకులకు కాస్త డబ్బులు ఇచ్చి, ఒక పెద్ద గది ఇచ్చి అక్కడ ఏం చేస్తారో చేయండి సాయంత్రం లోపు ఏం చేశారో సమాచారం ఇవ్వండి అని చెప్పాడు. పెద్ద కొడుకు ఆ గది నిండా గడ్డి పెట్టి, దానికి కాస్త డబ్బులు అయినట్లు తండ్రికి చూపాడు. రెండో కొడుకు మిగిలిపోయిన వస్తువులు పెట్టి, వృధా వస్తువులతో నింపి డబ్బులు ఇంకాస్త ఎక్కువైనట్లు చూపాడు. మూడో కొడుకు మాత్రం తండ్రి ఇచ్చిన డబ్బులు ఏ మాత్రం ఖర్చు పెట్టకుండా ఆ గదిలో ఒక దీపం వెలిగించాడు. అందరికీ వెలుగు నింపాడు. మదిలో నింపే జ్ఞాన దీపం కూడా అలాగే ఉంటుంది. నిత్యం మనం చదవడం ద్వారా, కొత్త విషయాలను తెలుసుకోవడం ద్వారా జ్ఞానం పొందడమే కాకుండా, నిత్య చైతన్యవంతులవుతాం. దీని ద్వారా మాత్రమే మార్పు సాధ్యం. కచ్చితంగా ఇది జనసేనతోనే అవుతుంది. నేను పార్టీ ప్రారంభించే సమయంలో ఇంతమంది నా వెనక లేరు. ఒక్కొక్కరుగా భావజాలం కలిగిన వ్యక్తులను కలుపుతున్నాం. ఈ యజ్ఞం లో తప్పనిసరిగా విజయవంతమవుతాం. పేద ప్రజలకు ఉపయోగపడే సరికొత్త పాలనను తీసుకువచ్చేందుకు ఈ మార్పు దారి తీస్తుంది.

★ వకీల్ సాబ్ లో ఆ డైలాగ్ చెప్పేందుకు ఒప్పుకోలేదు

వకీల్ సాబ్ సినిమాలో హిందీ మాతృకలో బాధితురాలి పక్షాన వాదించే లాయర్ ఆమెను "ఆర్ యు వర్జిన్" అని అడిగే సీన్ ఉంది. దానిని తెలుగు వెర్షన్ లోనూ అలాగే ఉంచుతామని చెబితే నేను కచ్చితంగా ఆ మాట అనను, ఆ డైలాగ్ చెప్పనని గట్టిగా చెప్పాను. దీంతోనే దానిని పూర్తిగా మార్చి మళ్ళీ ఆ సీన్ మొత్తాన్ని వేరేగా చేయాల్సి వచ్చింది. మహిళలను కించపరిచే మాట అనడానికి నా మనసు ఒప్పలేదు. కచ్చితంగా అలాంటి మాటలు కానీ, మహిళలను అగౌరవపరిచే విషయాలు కానీ జనసేన పార్టీకి విరుద్ధం. అదే డైలాగ్ నేరం చేసినవాడిని ఉద్దేశించి చెప్పాను. ఏం.. మగాళ్లకు ఓ మాట... స్త్రీకి ఒక మాటా అంటే ఎలా?

★ భావజాలం ఉన్న వ్యక్తులను కలిపి పెద్ద సర్కిల్ చేస్తాం

80వ దశకంలో కొత్త మార్పుకు తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుడితే, తర్వాత తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి కూడా అదే బాటలో నిలిచింది. బలమైన సిద్ధాంతాలతో వచ్చిన పార్టీలు సైతం ఓ ప్రత్యేక పరిస్థితుల్లో కులం, మతం, ప్రాంతం ఆధారంగా ముందుకు వెళ్లొచ్చు. కానీ జనసేన ఎప్పటికీ అలా వెళ్లకూడదనే బలమైన భావజాలం ఉన్న వ్యక్తులను తయారు చేయడానికి పూనుకున్నాను. నా మతం గొప్పది కావచ్చు, కులం గొప్పది కావచ్చు. అయితే వాటిని గౌరవించుకోవడంతోపాటు ఇతర కులాలను, మతాలను గౌరవించుకోవాలి. కులాలను కలిపే ఆలోచన, మతాలను గౌరవించుకునే ఆశయాలు అందుకే పార్టీ సిద్ధాంతాలయ్యాయి. కొన్ని ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నప్పుడు జాతీయ భావన మసకబారుతుంది. ప్రాంతీయ అసమానతలు వస్తే జాతీయ భావన దూరమవుతుంది. అందుకే ప్రాంతీయవాదాన్ని విస్మరించని జాతీయవాదం పార్టీ సిద్ధాంతం అయింది. భాషను గుర్తించకపోతే జాతీయ సమగ్రతకే దెబ్బ. అందుకే భాషలను గౌరవించుకునే సిద్ధాంతం కూడా మనది. తెలంగాణ విడిపోవడానికి ప్రత్యేకంగా వారి ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు కూడా కారణం. వాటిని గౌరవించడం కూడా జనసేన పార్టీ సిద్ధాంతం. నాగరికత ఉన్నంతకాలం మనిషి అవినీతిని చేస్తాడు. దగ్గర దారికి అలవాటు పడిన వాడు కచ్చితంగా అవినీతికి దగ్గర అవుతాడు. అలాంటి వాటికీ జనసేన దూరం. పర్యావరణాన్ని దెబ్బతీస్తే నాగరికత దెబ్బతింటుంది. అయితే పర్యావరణాన్ని దెబ్బ తీయకుండా నాగరికత విస్తరించదు. అందుకే తక్కువ పర్యావరణ వినాశనంతోనే అభివృద్ధి సాధనే జనసేన లక్ష్యం అయింది. బహుళ అంతస్తుల భవనం కూడా చిన్న పునాది రాయితో మొదలవుతుంది. జనసేన పార్టీ కూడా అలాంటిదే. పార్టీ నమ్మిన సిద్ధాంతాలను బలంగా ముందుకు తీసుకువెళ్లే చిన్న చిన్న చుక్కలాంటి కార్యకర్తలను కలిపి.. అతి పెద్ద ప్రజాస్వామ్య సర్కిల్ చేయడమే మా విధానం" అన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022

అన్నదాతను కదిలించిన జనసేన కౌలు రైతు భరోసా యాత్ర

*కౌలు రైతు భరోసా యాత్ర ప్రత్యేక నిధికి రూ. 10 లక్షల విరాళం

*శ్రీ పవన్ కళ్యాణ్ ని కలసి చెక్కు అందచేసిన శ్రీ యలవర్తి నాగరాజు దంపతులు

శతఘ్ని న్యూస్: ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాల కష్టాలు చూసి ఓ రైతు హృదయం కదిలింది. ఆ కుటుంబాలలో భరోసా నింపేందుకు జనసేన పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర ప్రత్యేక నిధికి రూ. 10 లక్షల విరాళం అందించారు. ఈ మొత్తాన్ని శనివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అందచేశారు. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన శ్రీ యలవర్తి నాగరాజు దంపతులు తమ సొంత వ్యవసాయ భూమి కౌలుకు ఇవ్వగా వచ్చిన మొత్తాన్ని కౌలు రైతు భరోసా యాత్రకు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "ఓ రైతు తన పొలాన్ని కౌలుకు ఇచ్చి తద్వారా వచ్చిన మొత్తాన్ని జనసేన పార్టీ కౌలు రైతు భరోసా యాత్ర కోసం ఇవ్వడం ఆనందంగా ఉంది. ఈ మొత్తాన్ని బలవన్మరణాలకు పాల్పడిన కౌలు రైతుల బిడ్డల భవిష్యత్తు, చదువులకు వినియోగిస్తాం. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాల తరఫున, జనసేన పార్టీ తరఫున శ్రీ యలవర్తి నాగరాజు గారి దంపతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అలాగే జిల్లాల నుంచి పార్టీ నాయకులు ఇచ్చే విరాళాలు, ఈ విరాళాలు కలిపి కౌలు రైతుల బిడ్డల భవిష్యత్తు కోసం వినియోగిస్తామ"ని అన్నారు.

మీతో మీ కార్పొరేటర్ 64 వ రోజు

శతఘ్ని న్యూస్: విశాఖ, అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో శుక్రవారం మీతో మీ కార్పొరేటర్ సమస్యలపై కలసి పోరాడదాం అనే కార్యక్రమంలో భాగంగా అరవై నాలుగువ రోజుకి సాయిబాబా స్ట్రీట్ , 33వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకొని.. 3897 ఇల్లులు సర్వే చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపికృష్ణ(జికె) పర్యవేక్షణలో నిర్వహించబడింది. నాతో పాటు జనసైనికులు, వీరమహిళలు వచ్చి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని దక్షిణ నియోజకవర్గం జివిఎంసి ఫ్లోర్ లీడర్ జనసేన పార్టీ 33వ వార్డ్ కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి అన్నారు.



మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకున్న వేగుళ్ల లీలాకృష్ణ

★తాతపూడిలో అక్రమ మట్టి తవ్వకాలు

★అనుమతులు లేకుండా బరితెగింపు

★ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హస్తం

★చూసి చూడనట్టు అధికారులు

★అడ్డుకున్న జనసేన ఇంచార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ

శతఘ్ని న్యూస్: కపిలేశ్వపురం: కపిలేశ్వపురం మండలం, తాతపూడి, కేదార్లంక మధ్య గోదావరి నదీ ప్రవాహానికి అడ్డంగా అక్రమంగా రోడ్డు పోసి వైస్సార్సీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో జరిగే అక్రమ మట్టి తవ్వకాన్ని మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ పార్టీ నేతలతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్.సి.ల పేరిట ప్రతిరోజు వేలాది లారీలు అక్రమ మైనింగ్ తో తప్పుడు పర్మిషన్ తో రాత్రి, పగళ్ళు మట్టిని తవ్వేసి యథేచ్ఛగా తరలిస్తున్నారని ఆయన విమర్శించారు. మట్టిని అక్రమంగా తరలిస్తూ రోజుకి రూ 50 లక్షలు జేబుల్లోకి వెళుతున్న మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. ర్యాంపులోకి లీలాకృష్ణ చేరుకోగా ఆయన వస్తున్నారని తెలుసుకొని అక్కడ పనిచేసే వాళ్ళందరూ పారిపోయి, భారీ ప్రొక్లెయిన్ ల్లు గడ్డి పొదల్లో దాచేశారన్నారు. నిబంధనలన్ని తుంగలో తొక్కి బరి తెగిస్తూ.. ఎలాంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కనుసన్నల్లోనే ఇష్టారాజ్యంగా మట్టిని తెగనమ్మి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇలా నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున ప్రజా ధనం దోచుకుంటున్నారని పేర్కొన్నారు. అన్నీ తెలిసి జిల్లా కలెక్టర్ నోరుమెదపకపోవడం దారుణం అన్నారు. అక్రమంగా మట్టిని దోచుకుంటున్న వైస్సార్సీపీ పార్టీ నేతలపై అధికారులు వెంటనే స్పందించి తవ్వకాలు నిలిపివేయడంతో పాటు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పరిధి మించి తవ్వకాలు జరిపారని, ఇక్కడితో ఇది ఆపేయాలని సూచించారు. ఇక్కడితో ఈ తవ్వకాలను నిలువరించకపోతే మరింత ప్రత్యక్ష ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022



జనవాణి - జనసేన భరోసా కార్యక్రమంలో

ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంబంధిత సమస్యల అర్జీలు ఆహ్వానిస్తున్నాము.

దయచేసి వ్యక్తిగత సమస్యలపై వినతిపత్రాలు తీసుకురాకూడదు అని మనవి.

షేక్ రియాజ్ సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: ఒంగోలు నియోజకవర్గానికి చెందిన పలువురు యువత ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన వెంకటేశ్వర కాలనీకి చెందిన యన్.ఎం.సుభాని వారి మిత్ర బృందం పార్టీలో చేరిన వారిలో సాంబశివరావు, కాలేషా, ఇమామ్ ఖాసీం, మీరావలి, కరీముల్లా, నాయబ్ రసూల్, కిరణ్, కళ్యాణ్, అనిఫా, నాగూర్, రమేష్, గోపీచంద్, షాహుల్, కార్తీక్, భాను, ప్రవీణ్, రాకేష్, తదితరులు ఉన్నారు. మరియు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయపాటి, కృష్ణా-పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022

పాలవలస యశస్వినిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకొండ జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వినిని తన స్వగృహంలో పాలకొండ నియోజకవర్గ జనసేన నాయకులు అల్లు సాయి మత్స పుండరీకం, పోరెడ్డి ప్రశాంత్, పొట్నూరు రమేష్ దీపక్ కళ్యాణ్ లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులు మరియు భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా యశస్వి మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం ఏ విధంగా చేయాలి అని దిశానిర్దేశం చేశయడం జరిగింది.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం

★జనసేవలో జనసైనికులు
★డాక్టర్స్ డే సందర్భంగా మరియు నాయకులు అదాడ మోహనరావు, చెల్లూరి ముత్యాల నాయుడు పుట్టినరోజు సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు

శతఘ్ని న్యూస్: విజయనగరం: జాతీయ వైద్యుల దినోత్సవం మరియు జనసేనపార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు మరియు చెల్లూరి ముత్యాల నాయుడు పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు.

ముందుగా పట్టణంలో అగ్నిమాపక కార్యాలయం ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ సంస్థ నడిపిస్తున్న పట్టణ నిరాశ్రయుల భవనంలో వృద్దులకు అల్పాహారాన్ని అందించారు. అనంతరం కె. ఎల్. పురం, యాతపేట, ప్రాధమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. పి.జి. స్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.వి. రమణ స్థానిక ప్రజలకు స్వయంగా తనిఖీలు నిర్వహించి, బి.పి, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు మందులను ఇచ్చారు.

ఈ సందర్భంగా జనసేన నాయకులు అదాడ మోహనరావు మాట్లాడుతూ వైద్యులు ఆరాధ్యులు అని, డాక్టర్స్ విలువ ప్రపంచానికి అంతా తెలిసినా, కోవిడ్ విజ్రంబించి కరోనా విలయతాండవం చేస్తున్న కాలంలో ప్రతీఒక్క మానవజాతికి ప్రపంచ వ్యాప్తంగా ఈ వైద్యులే ప్రత్యక్ష దైవాలుగా కనిపించి, వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడిన దేవుళ్ళు ఈ వైద్యులని కొనియాడారు.

పుట్టినరోజులు, వైద్యుల దినోత్సవం సందర్భంగా సేవాకార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యి, సేవచేయడం అభినందనీయమని జనసైనికులు అందరినీ అభినందించారు.

అనంతరం ప్రముఖ వైద్యులు ఎస్.వి.రమణ, డాక్టర్ ఎస్. మురళీమోహన్ మరియు డాక్టర్ రాజశేఖర్ కు జనసేన నాయకులు సత్కరించారు.

సుమారు మూడువందలమంది తనిఖీలు చేయించుకున్న ఈ శిబిరంలో జనసేన పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు డోల రాజేంద్ర ప్రసాద్, నాయకులు వంక నరసింగరావు, దంతులూరి రామచంద్ర రాజు, జనసేన పార్టీ యువనాయకులు లోపింటి కళ్యాణ్, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, ఆనంద్, ముత్యాలరావు, రవి, రవికుమార్, చిన్ని, నాని, మధు, సాయికుమార్, దువ్వి రాము, బి రాజేష్, అప్పన్న, పత్రి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిటివాడ గ్రామంలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: వీరఘట్టం: పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో.. శనివారం వీరఘట్టం మండలం, బిటివాడ గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిటివాడ గ్రామ ప్రజలతో సత్తిబాబు మాట్లాడుతూ.. కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఎంతో పెద్ద మనసుతో జనసైనికుల కుటుంబాలకు భద్రతగా జనసేన పార్టీ క్రియాశీలక బీమా పథకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఆ గ్రామ మహిళలతో మాటలాడుతూ.. కౌలు రైతుల కుటుంబాలకు భరోసాగా ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 3000 మంది కౌలు రైతులకు 30 కోట్లు ఆర్థిక సహాయం అందచేశారని తెలియచేసారు. అలాగే మీ బిడ్డలు భవిష్యత్తు బాగుండాలన్న ఉద్యోగాలు రావాలన్నా ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అయితేనే సాధ్యమవుతుందని తెలియజేసారు. మహిళలతో మాట్లాడుతూ.. సంవత్సరానికి ఆరు గ్యాస్ బండలు ఉచితంగా ఇస్తారని.. అలాగే రేషన్ కి బదులుగా మహిళల ఖాతాల్లో మీకు కావలసిన సరుకులు మీరే నచ్చినవి కొనుక్కునేట్టు నేరుగా డబ్బులు జమ చెయ్య బడుతుంది. అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యులు ఉద్దేశించి మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారికి ప్రజలకు మధ్య వారధిగా క్రియాశీలక సభ్యులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండలం జనసేన నాయకులు సతివాడ వెంకటరమణ వజ్రగడ రవి కుమార్, వండాన సాయి కిరణ్, గర్భాపు నరేంద్ర, పాలకొండ మండల నాయకులు డొంక శివ ప్రసాద్, బిటివాడ గ్రామ ప్రజలు జనసైనికులు పాల్గొన్నారు.

ధ్యాన మందిరానికి జనసేన తరపున విరాళం

శతఘ్ని న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం వద్దిరాల గ్రామంలో జనసేన గురు సురేష్ యాదవ్ జనసేన పార్టీ తరపున ముదిరాలలో ధ్యాన మందిరానికి 13వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కే జయన్న, ఎస్ గుర్రప్ప, ఎస్ నాగేంద్ర లకు జనసేన పార్టీ తరపున గురు సురేష్ యాదవ్ జనసైనికులతో కలిసి 13 వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయండి: యు.పి.రాజు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఉర్లాపు పోలరాజు (యు.పి.రాజు) ఆధ్వర్యంలో రేగిడి ఆమదాలవలస మండలం కొండవలస గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న క్రియాశీలక సభ్యులకు ప్రమాద బీమా కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యు.పి.రాజు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు పెద్ద మనసుతో జనసైనికులు కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిదంగా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్లె గోవింద్ రావు, ఈశ్వరరావు, మహేష్, రమేష్, సంతోష్ మరియు ఆ గ్రామ క్రియాశీలక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022

జనసేనాని పుట్టినరోజుకి దానిమ్మ మొక్కలు పంపిణీ చేయనున్న పాటంశెట్టి

జనసేన వనరక్షణ ద్వారా 1 లక్షా 25 వేల దానిమ్మ మొక్కలు పంపిణీ

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2 సందర్భంగా జనసేనపార్టీ సిద్ధాంతమైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనసేన వనరక్షణ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న 1 లక్షా 25 వేల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి దానిమ్మ మొక్కలు పంపిణీ కార్యక్రమానికి దానిమ్మ మొక్కలతో పాటు ఇచ్చే పాంప్లెట్ విడుదల చేసిన జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవీసూర్యచంద్ర.

కె కోటపాడు మండలంలో జనవాణి కార్యక్రమం

శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, కె. కోటపాడు మండలంలో శనివారం జనవాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ కోటపాడు మండలం జనసేన నాయకులు కుంచా అంజి, ఉగ్గిన త్రినాద్ ఆధ్వర్యంలో జనవాణి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసైనికులు మూర్తి రామ్ నాయుడు, శ్రీను, సూర్య, నాని, రఫీ, పైడ్రాజు మరియు మాడుగుల చీడికాడ దేవరపల్లి మండలాలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరి ఎస్టేట్ నుండి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాన్ సిద్ధాంతాలు, కార్యాచరణ నచ్చి 70 మంది యువత పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ మీలాంటి యువత ముందుకు రావడం జనసేనలో చేరడం సంతోషంగా ఉంది. 2023లో ముందస్తు ఎన్నికలు వచ్చిన, 2024లో ఎన్నికలు వచ్చిన జనసేన పార్టీ సిద్ధంగా ఉందని, పవన్ కళ్యాణ్ కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం తథ్యమని నేటి చేరికలే సాక్ష్యం. మనమందరం రానున్న ఎన్నికల్లో జనసేన గెలుపు కోసం కృషిచేద్దాం, పవన్ కళ్యాణ్ వచ్చే దసరా నుంచి బస్సు యాత్ర ప్రారంభం కానుందని, దానికి ముందే ప్రజావాణి జనసేన భరోసా కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకోనున్నారని తెలియజేశారు.

యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్ లో నేరస్తులను కఠినంగా శిక్షించాలి

శతఘ్ని న్యూస్: పాతగాజువాక, శుక్రవారం రాత్రి బజాజ్ షోరూం పైన 21ఏళ్ల వయసుగల యువతిపై జరిగిన గ్యాంగ్ రేప్ లో.. నేరస్తులను కఠినంగా శిక్షించాలని, హత్యా చారానికి గురైన అమ్మాయికి న్యాయం చేయాలని..జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంఘటన జరిగిన ప్లేస్ వద్ద రాష్ట్ర పిఏసి సభ్యులు మరియు గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు ఆధ్వర్యంలో వైజాగ్ సిటీ "దిశ" పోలీస్ ఏసిపి శ్రీమతి ప్రేమ్ కాజల్ ని జనసేన పార్టీ బృందం కలిసి దర్యాప్తు వేగవంతం చేయాలని డిమాండ్ చేయుట జరిగింది. ఈ బృందంలో నియోజకవర్గాల ఇంచార్జిలు పివిఎసెన్ రాజు, శ్రీమతి పసుపులేటి ఉషా కిరణ్, లీగల్ సెల్ కార్యదర్శి కరణం కళావతి, పార్టీ నాయకులు లంకల మురళీదేవి, దాసరి జ్యోతిరెడ్డి, మాక శాలిని, రామలక్ష్మి, ఏడిద భార్గవ, సాయి తదితరులున్నారు.

జనసేన జానీజి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం జనసేన పార్టీ నాయకులు మరియు "బోడ్లపాడు, తూడి, రేగులపాడు" గ్రామాల ఉమ్మడి ఎంపిటిసి అభ్యర్థి వజ్రగడ రవికుమార్ (జనసేన జానీ) ప్రజారాజ్యంతో మొదలుపెట్టిన ఈ రాజకీయ ప్రస్థానంలో, ఒక సామాన్య ఆటో డ్రైవర్ గా ఉంటూ... మెగా ఫ్యామిలీ కోసం వారు కోరుకున్న ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించిన జనసేన జానీకి పాలకొండ నియోజకవర్గ జనసేన జనాయకులు మరియు జనసైనికులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. 2014 నుంచి జనసేన పార్టీ ప్రస్థానం మొదలు కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాలను అలవర్చుకుని, ఈ సమాజంలో మార్పు తీసుకురావాలనే కోరిక.. నువ్వేసే ప్రతి అడుగులో పవన్ కళ్యాణ్ ఆశయాలు, నలు దిక్కుల వేసే అడుగులో పార్టీ కోసం చేసే కృషి, పవన్ కళ్యాణ్ గెలవాలని ఒక కట్టుదిట్టమైన సంకల్పంతో చేసే కఠోర దీక్ష.. ఈరోజు ఎవరో జనసేన జానీ అంట అనే ఒక్క మాటతో మెగా పవన్ కళ్యాణ్ మరియు నాగబాబుల హృదయాలను గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు అల్లు సాయి మత్స పుండరికం, పోరెడ్డి ప్రశాంత్, రమేష్ పొట్నూరు పాల్గొనడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022

జయ కుమార్ కుటుంబానికి అండగా నిలబడ్డ జనసేన

భార్య నిండు గర్భవతి, ఒక సంవత్సరం పాపాయి
మృతుని తమ్ముడు దినేష్ రేచీకటితో బాధపడుట
డిప్యూటీ సీఎం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలి
అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా ఆదుకోవాలి
ఆర్థిక సహాయం అందించిన జనసేన ఇంచార్జి డా యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు, ఎస్ఆర్ పురం మండలం, ఎగువ కమ్మ కండ్రిగ పంచాయితీ, మిట్టూరు హరిజనవాడలో ఇటీవల మృతి చెందిన జయకుమార్ కుటుంబాన్ని జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న పరామర్శించారు. ఈ కుటుంబానికి అన్నివేళలా జనసేన అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భార్య నిండు గర్భిణీ, ఒక సంవత్సరం నిండిన పాపను కలిగి ఉన్నారని, కడు బీదరికంతో కుటుంబం సాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జయకుమార్ తమ్ముడు దినేష్ బీకాం డిగ్రీ చదివి, నిరుద్యోగిగా, రేచీకటితో బాధపడుతున్నాడని, డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఈ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకొని, అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా ఉపాధి కల్పించాలని, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మండల కమిటీ నాయకులు అత్యవసరంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజా సమస్యలే అజెండాగా పనిచేస్తారని, రానున్న రోజుల్లో ప్రజలకు అండగా నిలబడతారని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ కుటుంబానికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి నరేష్, యువత అధ్యక్షులు సుమన్, జనసైనికులు మరియు గ్రామస్తులు ఉన్నారు.

అర్ధనగ్నంగా వినూత్నంగా ధర్నాతో నిరసన ఎమ్మార్వోకి వినతిపత్రం

ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో ఎడ్యుకేషన్ కళాశాలగానే కొనసాగించాలి
కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల కళాశాలలను అదనంగా ఏర్పాటు చేయాలి
ఐక్య విద్యార్థి, ప్రజా సంఘాలు పి.డి.ఎస్.యు, టి.ఎన్.ఎస్.ఎఫ్, ఏ.ఐ.ఎస్.ఎఫ్, జనసేన డి.హెచ్.పి.es

శతఘ్ని న్యూస్: సత్యసాయి జిల్లా, మడకశిర మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో ఎడ్యుకేషన్ కళాశాలగా కాకుండా చేయడం దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి, కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలపకుండా మడకశిర ప్రాంతంలోనే అదనంగా ఏర్పాటు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం ఇంతకుముందే అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాల రూపంలో అధికారులకు విన్నవించిన ప్రభుత్వ అధికారులు మాత్రం దీని మీద స్పందించినటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కళాశాలలో మొత్తం దాదాపుగా 500 మంది విద్యార్థుల వరకు చదువుకుంటున్నారు అకస్మాత్తుగా కో ఎడ్యుకేషన్ కళాశాలను తీసివేస్తూ జీవో నెంబర్ 85ను విడుదల చేయడం దారుణమైనటువంటి పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను మడకశిర ప్రాంతంలోని అదనంగా ఏర్పాటు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తూ అంబేద్కర్ సర్కిల్ నుంచి మడకశిర తహసిల్దార్ ఆఫీస్ వరకు అర్ధనగ్న ప్రదర్శనగా వెళ్లి మడకశిర తహసిల్దార్ కి వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ విషయంపై స్పందించినటువంటి వృక్ష తాసిల్దార్ ఆనంద్ కుమార్ తక్షణమే విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ఉమేష్ నాయక్ నవీన్ హరి లోకేష్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మురళి వినయ్ రంగస్వామి జనసేన పార్టీ మండల నాయకులు టి.ఏ శివాజీ, ఆర్.కళ్యాణ్ కుమార్, టి.యశ్వంత్, ఉమర్ ఫరూక్, సుధాకర్, శ్రీనివాసులు, డి హెచ్ పి ఎస్ నాయకులు హనుమంతు రఘు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంచినీళ్ళ బోరు బాగుచేయించిన జనసేన కార్పొరేటర్

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం, 64 వ వార్డు యారాడ గ్రామం నాగోతి వెంకటేష్, బాయన పోలయ్య మరియు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చాలా రోజుల నుండి మంచి నీళ్లు బోరు మూతపడింది. 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డికి తెలియ చేయగా సమస్య తెలిసిన వెంటనే 24 గంటల్లోనే పని పూర్తి చేయించడం జరిగింది. స్థానిక మహిళలు గోవింద్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ముసలయ్య, సచివాలయం సిబ్బంది సూర్య, యారాడ జనసైనికులు బంక సాయికుమార్, సత్యాల నగేష్, తోత్తర శ్రీను, బంక హరీష్, బంక వెంకటేష్, మరుపిళ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నయ్యపేట, మురపాక గ్రామాల్లో క్రియాశీల సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా,ఎచ్చెర్లనియోజకవర్గంలో లావేరు మండలం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసైనికుల అభ్యున్నతికి తీసుకువచ్చిన క్రియాశీల సభత్వ కిట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం చిన్నయ్యపేట, మురపాక గ్రామంలో పర్యటించి జనసైనికులుకు కిట్లు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో లావేరు మండల జనసేన నాయకులు బొంతు విజయకృష్ణ మాట్లాడుతూ ప్రతీ జనసైనికుడు తమవంతు బాధ్యతగా పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు పిన్నింటి రమణ, లంకాగోపాల్, సురేష్, రాజు, నాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేసిన జనసేన వైస్ ఎంపీపీ

శతఘ్ని న్యూస్: ఆచంట మండలం భీమలాపురం గ్రామం అంగన్వాడి కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఆచంట మండలం ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఎర్ర గొప్పల నాగరాజు గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణపై వివరణ తీసుకోవడం జరిగింది.

ముస్లింలకి అండగా జనసేన జనవాణి: ముల్లా మున్వర్ బాషా

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో ముస్లిం సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోతే జనసేన పార్టీ నిర్వహించే జనవాణి జనసేన బరోసా కార్యాక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకురావాలని.. తద్వారా మీ సమస్యలపై జనసేన పార్టీ పోరాడుతుందని.. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్వర్ బాషా మాట్లాడుతూ.. జులై3 వతేదిన విజయవాడలోని మాకినని బసవ పున్నయ్య ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం3 గంటల వరకు జనవాణి జనసేన భరోసా కార్యాక్రమాన్ని జనసేన పార్టీ నిర్వహిస్తుందని.. ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని.. మండలం నుంచి జిల్లా స్థాయి దాకా ముస్లిం సోదరులు ఎదుర్కుంటున్న సమస్యలను తెలుపుకోవచ్చు అని కోరారు. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ చెన్న రెడ్డి మనుక్రాంత్ రెడ్డి గారి నేత్రత్వంలో పార్టీ బలోపేతం అవుతుంది నెల్లూరు జిల్లాలో త్వరలో చాలా మంది ముస్లిం పెద్దలు జనసేన పార్టీలో చేరాబోతున్నారు. జగన్ మోహన్ రెడ్డి గారు ముస్లింలకు చేస్తున్న అన్యాయం ముస్లింలు భరించలేరు అని.. ఇప్పటికే దుల్హన్ పథకం ద్వారా ముస్లిం సోదరులకు గత ప్రభుత్వలు 50,000 రూపాయలు ఇచ్చేవి.. జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు ఇస్తాను అని అబద్దాలు చెప్పి ముస్లిం చేత ఓట్లు వేయించుకోని.. ఇప్పుడు అధికారం లోకి వచ్చిన తరువాత ముస్లిం సోదరులను మోసం చేశారు అని అన్నారు. ఈ దుల్హన్ పథకం గురించి ఇప్పటికే మా పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ స్పందించారు.. రానున్న రోజుల్లో మా జనసేన పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముస్లింలకు ఇస్తున్న హామీలను ప్రతి ఒక్కటి కూడా తీరుస్తాం. ముస్లింలకు జనసేన పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు. ముస్లింలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ వైస్సార్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి.. అందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదరులు కృషి చేయాలి అని తెలియజేసారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 జూలై 2022



పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించండిः షేక్ మహబూబ్ మస్తాన్

శతఘ్ని న్యూస్: అనంత సాగరం మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం చాలా దారుణంగా ఉంది.. అదేవిధంగా పారిశుద్ధ్యంతో పాటు రోడ్లు సరిగా లేక సైడ్ కాలువ పూడిక తీయక పలు గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామాలకు అనుసంధానమైన రోడ్లు కూడా అధ్వానంగా ఉన్నాయి. పాత దేవరపల్లి పంచాయతీలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ మస్తాన్ పర్యటించి.. అక్కడి పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి.. ఆ గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సిబ్బంది లేదా.. మండల అధికారులు వెంటనే పారిశుద్ధ్యం రోడ్లు, కాలువల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనసేన పార్టీ తరపు నుంచి డిమాండ్ చేస్తూ.. పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది.

రాజోలు జనసేన ఆధ్వర్యంలో మంచినీళ్ళ ట్యాంకర్

శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ చిరుపవన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ ద్వారా శనివారం అంతర్వేదికర గ్రామం(దారి కోడప)లో నీరు అందక ఇబ్బందిపడుతున్న వారికి గుడిమెళ్ళంకకు చెందిన అరవ శ్రీనివాస్ ట్రాక్టర్ డిజల్ ఖర్చులకు ఆర్ధిక సాయమందించగా అంతర్వేది జనసైనికుల ద్వారా త్రాగునీరు అందించడం జరిగిందని జనసేన నాయకులు నామన నాగభూషణం తెలిపారు.

కార్మికులకు 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలిः దారం అనిత



శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యాదర్శి దారం అనిత మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా కార్మిక వర్గాలు సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కార్పొరేట్ సంస్థల కోసం 12 గంటలకు మార్చడం చాలా శోచనీయం. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.. దీంతో కార్మికులకు పనిభారం కార్మికులకు వేతనాలు తగ్గించడంతోపాటు పారిశ్రామిక సంబంధాలకు విఘాతం కలుగుతుంది.. దీన్ని వెంటనే సంహరించుకునే విధంగా ప్రభుత్వం వ్యతిరేకించాలని జనసేన పార్టీ తరపున దారం అనిత డిమాండ్ చేశారు.

జులై 15 నుంచి జాతరే

శతఘ్ని న్యూస్: బొబ్బిలి, జులై 15 నుంచి జాతరే... మరోసారి బొబ్బిలి నియోజవర్గం రోడ్ల దుస్థితిని సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డిని టాగ్ చేసి తెలియపరుస్తామని గౌరవనీయులు జగన్మోహన్ రెడ్డి జూలై 15 లోపల అన్ని రోడ్లు మరమ్మతులు చేస్తామని సవాళ్లు విసిరారు. ఆ సవాల్ ని జనసేన పార్టీ సేకరిస్తుంది బొబ్బిలి నియోజవర్గంలో కూడా 15 తారీఖు డిజిటల్ క్యాంపెయిన్ మొదలవుతుందని జనసేన పార్టీ నాయకులు గంగాధర్ తెలియజేయడం జరిగింది.

సామాన్యులకు పెద్ద షాక్ः జనసేన మురళి

శతఘ్ని న్యూస్: అనంతగిరి: ఆంధ్రప్రదేశ్ లో సామాన్యుడి బతుకు భారమవుతోంది. ఓ వైపు నిత్యావసర ధరలు మండుతున్నాయి. వీటికి తోడు ఇటీవల విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచారు. ఆ బాధ నుంచి కోలుకోకముందే మరో షాక్ ఇచ్చింది ప్రభుత్వం.. ఏపీలో ఆర్టీసీ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. డీజిల్ రేట్లు పెరగడంతో బస్సు ఛార్జీలు తప్పని సరి పరిస్థితుల్లో పెంచుతున్నామని పల్లె వెలుగు బస్సుకు 2 రూపాయలు, ఎక్స్ ప్రెస్ బస్ పై 5 రూపాయలు, ఏసీ బస్సుకు 10 రూపాయలు ప్రకటించారు. ప్రజల్ని మోసం చెయ్యడంలో నిపుణుడైన జగన్ మోసపు రెడ్డిని ఆర్టీసీ అధికారులు ఆదర్శంగా తీసుకున్నారు "ఒక్క అవకాశం అంటూ అభ్యర్థించి అధికారంలోకి వచ్చారు. ఈ ఏడాది కాలంలో మేక తోలు తీసేశారు. పులి స్వరూపాన్ని చూపిస్తున్నారు. అనుభవ, అవగాహన రాహిత్యం, అహంకారం, ఆత్రం, ఆంక్షలు, అవినీతి, పోలీసు రాజ్యం, రివర్స్ టెండరింగ్, కక్షసాధింపు అంశాలతోనే ఏడాది పాలన సాగించారు అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మురళి విమర్శించారు.

అధికారంలోకి రాకముందు "అవినీతి మహారాజు" అంటూ గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పుస్తకాలు వేసి, ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధాని, ఇతరులకు పంచి పెట్టి అధికారంలోకి వచ్చి అవినీతి డబ్బులు కక్కిస్తానన్న జగన్ ఈ సంవత్సర కాలంలో ఒక్క జే – ట్యాక్స్ తప్ప.. సామాన్యుడు కి ఒరిగింది ఏమి లేదు. ఆర్టిసి ప్రగతి చక్రం కాదు....జగన్ చట్రంలా తయారయ్యింది అని పత్రికా ముఖంగా జనసేన మురళి తీవ్రంగా విమర్శించారు.

రాజమండ్రి ఎంపి భరత్ పై ధ్వజమెత్తిన అనుశ్రీ సత్యనారాయణ

శతఘ్ని న్యూస్: రాజమండ్రి, రాజమండ్రి ఎంపి భరత్ పై జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. పార్టీ ప్లీనరీ సమావేశంలో ఎంపి భరత్ వ్యాఖ్యలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని ఈ మూడు సంవత్సరాలలో వైసిపి గవర్నమెంట్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని గత గవర్నమెంట్ హయాంలో ఈ రాజమండ్రి నగరంలో చరిత్రాత్మకమైన మోరంపూడి ఫ్లై ఓవర్ ను శాంక్షన్ చేయడం జరిగింది, అయినప్పటికీ భరత్ రామ్ ఎంపీగా గెలిచిన అప్పటినుంచి మోరంపూడి ఫ్లై ఓవర్ ని నిర్మిస్తాం అని చెప్పడం తప్ప చేతల్లో చూపించలేకపోతున్నారు. తన సొంత ఆస్తులను అమ్మైనా ఫ్లై ఓవర్ నిర్మిస్తాను అనడం చాలా విచిత్రంగా ఉంది. అంటే భరత్ రామ్ ఈ మూడు సంవత్సరాలలో ఎంత అవినీతికి పాల్పడ్డాడని ఇదొక నిదర్శనం. ఎలక్షన్ టైంలో అఫిడవిట్ దాఖలులో భరత్ రామ్ ఆస్తి విలువ ఒకసారి చెక్ చేసుకోవాలి. ఇటువంటి మోసపూరితమైన మాటలను ఇష్టానుసారంగా వాగడమే కాక జనసేన పార్టీని విమర్శించే స్థాయి ఎంపి భరత్ ది కాదని ఇప్పటికే అనేక పార్టీలు మారిన భరత్ ఒక నిలకడ లేని వ్యక్తిని ప్రజలు గమనించాలని అనుశ్రీ అన్నారు. రాజమండ్రి నగరం ఎవరి అడ్డా కాదని ఇది ప్రజలు అడ్డా తప్ప ఏ రాజకీయ పార్టీ అడ్డా కాదు. ప్రజలు వైసీపీ గవర్నమెంట్ ను వ్యతిరేకిస్తున్నారు రాబోయే రోజుల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని 2024 లో ప్రజలు పవన్ కళ్యాణ్ ని సీఎంగా చూడాలని ఆశిస్తున్నారని రాజమండ్రి నగరంలో జనసేన జెండాను ఎగరవేస్తామని అనుశ్రీ తెలిపారు.

ఉమ్మడి కడప జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడిగా మాదాసు నరసింహ

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడిగా చిట్వేల్ గ్రామానికి చెందిన చిరంజీవి అభిమాని, జనసేన నాయకుడు అయినటువంటి మాదాసు నరసిమ్హ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిరంజీవి చేపట్టిన సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై చెప్పిన అని తూచా తప్పకుండా నిర్వహిస్తున్న మాదాసు నరసింహ ఏకగ్రీవంగా నియమిస్తూ చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు స్వామి నాయుడు ఆదేశాల మేరకు కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్ ఎన్నుకున్నారు. మాదాసు నరసింహా మాట్లాడుతూ... మెగా ఫ్యామిలీకి జనసేన పార్టీకి ఎల్లవేళల తోడు ఉంటానని అన్నారు. నన్ను గుర్తించి ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు గౌరవ అధ్యక్షులు మెగాబ్రదర్ నాగబాబు అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు స్వామి నాయుడుకి, ఫైర్ బ్రాండ్ తాతంశెట్టి నాగేంద్రకి రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ కి జిల్లా అధ్యక్షులు పంద్ర రంజిత్ కి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇచ్చినటువంటి బాధ్యతను నిర్వహిస్తూ అభిమాన సంఘాన్ని ముందుకు తీసుకెళ్తూ జనసేన పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని మాదాసు నరసింహ తెలిపారు.

సామాన్యుడికి న్యాయం చేయాలన్న సంకల్పంతో జనసేన జనవాణి

శతఘ్ని న్యూస్: మంత్రాలయం, ప్రభుత్వాన్ని నిలదీసి సామాన్యుడికి న్యాయం చేయాలన్న సంకల్పంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సామాన్యుడి గళం వినిపించేలా జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని మంత్రాలయం జనసేన పార్టీ తాలూకా నాయకులు పొంత నరసింహులు పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో న్యాయం జరగక సమస్యలతో పోరాడుతున్న వారికోసం జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి 5 ఆదివారాలపాటు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎవరైనా బాధితులు వారి న్యాయపరమైన సమస్యకు పరిష్కారం ప్రభుత్వం నుంచి దొరకలేదని మౌనంగా ఉండిన వాళ్ళు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న జనవాణి జనసేన భరోసా కార్యక్రమంలో నేరుగా పార్టీ అధ్యక్షులకు అర్జీలను సమర్పించే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. అలాంటి బాధితులు ఎవరైనా మంత్రాలయం నియోజకవర్గంలో ఉంటే మమ్ములను సంప్రదిస్తే నేరుగా పవన్ కళ్యాణ్ ను కలిసి అర్జీని సమర్పించుకునేందుకు తగు ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. రాయలసీమలో జనవాణి జనసేన భరోసా కార్యక్రమం జులై 24వ తేదీన జరుగుతుందని పేర్కొన్నారు.

జమ్మలమడుగులోని సమస్యలను భవాని దృష్టికి తీసుకెళ్లిన గురు సురేష్

శతఘ్ని న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను గురు సురేష్ రాష్ట్ర నాయకులైన భవాని దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. నాయకులు కె భవాని తాడపత్రికి రావడంతో ఈ సందర్భంగా.. జనసేన గురు సురేష్ తాడపత్రికి వెళ్లి భవానితో చర్చించి.. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ముఖ్యంగా జమ్మలమడుగులో అభివృద్ధి లేదు అలాగే జమ్మలమడుగులో ఉన్న మండలాలకు అభివృద్ధి లేదు.. వద్దిరాలలో నీటి సమస్య, రోడ్డు సమస్య, కాలుష్యం సమస్య లను తెలియజేసి.. వైసీపీ నాయకులు ఎటువంటి అభివృద్ధి చేయలేదని భవాని దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.